చ॥ సమలమౌ నేరేడులంగలవి వారములేని పరమ్ములుండఁగా
మదకసుపూరితంబగు పయోదధిఁబోలుచు పీఁయవీరమౌ
విధమున విత్తవంతులును విత్తవిహీనులుగూడ పీడలన్
వదలిధనాఢ్యునే తనుపవత్తురు కాదెయథాసమర్థతన్. 32

మ॥ తొలిజన్మంబుల మేమొసల్పిన మహాదోషంబులే తెవ్వోయి
మ్మలిజన్మంబున నిట్లు పెక్కుమెతుకుల్ మైఁదాల్పవస్త్రంబులుం
దలఁదాచన్ గుడిసైన లేకిడుమ లొందంజేయఁగా సాగనా
కలుపాలన్ పరిపోవునే చటులకర్మానీక దుష్పాకముల్. 33

మ॥ జననంబందిన దాదియుం తెకటుకన్ సౌఖ్యంబునా సెట్టిదో
యణుమాత్రింబును నే నెఱుంగనకటా యాదైవమెందాఁక నిం
కను నీరీతిఁగ బాధపెట్టెడినో యీకష్టంబులంతంబు గాం
చునో యుత్తేనియు గాంచనో విధికృపా మాత్రింబదెట్లున్నదో. 34

—పల్లె వెంకటరామకృష్ణరాయర్.

TELUGU ACADEMY, COCANADA

---

# స్వేచ్ఛావిహారము

'ఏమే సుశీలా, ఏంచేస్తున్నావ్'

'జాగ్రఫీ Maps వేసుకుంటున్నా'. నువ్వు వేసేవా'

'లేదు, నిన్నంతా బాతాఖానీఅయింది. ఇవాళైనా వెయ్యాలికదా. నీ atlas ఓసారిద్దూ.'

'ట్రేసులున్నాయి, పట్టుకుపో.'

ట్రేసులుచ్చుకు సరోజని వెళ్ళిపోయింది.

సరోజనితండ్రి రంగారావు Physics M. A. కాలేజీలోనే lecturer. ఆమధ్య, అంటే అతడు Christian కాలేజీలో చదువుకునే రోజుల్లో ఓ పిల్లని ప్రేమించి పెళ్ళాడేడు. అది Christian girl అవడంవల్ల ప్రేమకి మతాన్నాహుతిచ్చేడు. రావు, భార్య బ్రాహ్మ్మకుటుంబంలో అవలుపుట్టడంవల్ల స్వతహాగా intetllgent. సరోజని అచ్చుతండ్రి తెలివితేటలికి. కాని బాతాఖానీ అంటే చెవికోసుకుంటుంది. Home work తిన్నగా చేసుకురాటంలేదని, ఏమీపాఠాలు చదవటంలేదని రోజూ క్లాసుటీచరు రిపోర్టే. ఒకత్తే పిల్ల అవడంవల్ల ముద్దు. ఏవేనా కొత్తరకం లోలకులేకదూ, ఫేస్ పౌడర్లేకదూ, సబ్బులేకదూ మేన్యుఫ్యాక్చర్ అవడంతడవు, వాళ్ళింటో ఉన్నాయన్నమాటే.

సుశీల ఆవూళ్ళోనే లీడింగ్ లాయర్ సుందరరావు కూతురు. సుందరరావు అంతపాత్తిగా arthodax కాదు, అంత రిఫార్మర్ కాదూ, గోడమీదపిల్లి. సుశీలకి 14 ఏళ్ళుంటాయి, ఓ ఐ. సి. యస్. పరీక్షకు చదూతున్న కుర్రాడికిచ్చి పెళ్ళిచేసేడు థర్డు ఫారమ్ చదూతున్నప్పుడు. భర్త, పిల్లని తానువచ్చేదాక చదివించమని చెప్పేడు మరీ మరీ. ఇంట్లోపోరు ఎలావున్నా అల్లుడు ఆర్డినెన్సుకి లోబడి చదివిస్తూన్నాడు సుందరం సుశీలని.

* * * *

రోజులిట్టే గడిచినయి. సుశీల ఐ. సి. యస్.

గారి పెళ్ళాంఅయింది. ఐ. సి. యస్. ప్యాస్ అవగానే శ్రీనివాసరావుపేరు బాగులేదని వాస్ అని పెట్టుకున్నాడు. సుశీలింకా బళ్ళోకెడ్తోంది. సరోజిని, ఇంకా తక్కిన క్లాస్ మేట్స్ మిసెస్సు వాస్ అని, మిసెస్సు ఐ. సి యస్. ని వేళాకోళం చేస్తూండేవారు. అందులో కార్లో స్కూలికి దిగపెట్టడం. మళ్ళీయింటికి తీసుకువెళ్ళడం ఎంతో ఆనందంగా ఉండేది, చూసేవాళ్ళకికూడా. అమ్మలక్కలు ఏం 'అన్యోన్యదాంపత్యం పూజాఫలం' అంటూండేవారు. అప్పాయింటు అయేదాకా మామగారింట్లోనే ఉండడానికి నిశ్చయించేడు వాస్. ఇద్దరూ కార్లో బీచికి షైరు, సెలవల్లో ఎక్సకర్షన్సు సినిమాకి నాటకానికి వెళ్ళడం సరేసరి. సీమవెళ్ళొచ్చినా వాస్ నిజంగా కలియుగ శుకమహాఋషి అనిచెప్పాలి. ఆడోరసాన్ల మాయల్లో పడకుండా నిష్కళంకుడై యింటికొచ్చేడు. ప్రేమంటే వాస్ దే సుశీల చదూతూనేఉంది. ఇంతలో పరీక్షలొచ్చేయి. ప్యాసయింది. యింటర్ మీడియెట్ చదవాలన్నాడు వాస్. తనేమానేసి యింటిదగ్గర చదూకుంటానంది సుశీల, ప్రైవేటుగా, దైవం అనుకూలంగ ఉండడు ఆదంపతు [illegible] కలెక్టర్ కింద.

సుశీల భక్తిశ్రద్ధలుచూసి ఉప్పొంగిపోతూండేవాడు వాస్. ఇటువంటి భార్య నిచ్చినందుకు దేవుణ్ణిరోజూ విడవకుండా ప్రార్థిస్తూండేవాడు. ఇటువంటి నారీమణులనుగన్న హిందూదేశం బిడ్డలై ఐ. సి. యస్. చదూకోడానికెళ్ళి దొరసాన్లను పెళ్ళాడొచ్చేవాళ్ళు వట్టి పిగ్ హెడెడ్ ఫూల్స్ అనుకునేవాడు అప్పుడప్పుడు.

* * * *

చదూమానేసినా సరోజినింటి కప్పుడప్పుడూ వెడుతూండేది సుశీల. సరోజిని యింటర్ చదూతోంది. ఓరోజున సుశీల కంటపడిందో దృశ్యం 'సరోజిని ఇంకోకుర్రవాడు ఒకే ఈజీచైర్ లో కూర్చొని ఉండడం. చాలా వింతగా తోచింది. నాసరోజిని పూర్వపు సరోజినికాదా. ఏమైనా మార్పుజనించిందా. అని పరిపరివిధా లాలోచించింది. ఓనాడుపిల్చి ఇలామాట్లాడింది.

'నీవ్యవహారం ఆశ్చర్యజనకంగా వుందిసరూ,'

'సుశీలా నువ్వు ఉత్తవెర్రిదానవు సుమా. హై స్టడీస్ చదివితేకాని నీవుదాన్ని గ్రహించలేవు. స్త్రీకి స్వేచ్ఛఅనేదిలేదా ? అది పురుషుని సొత్తేనా మనమేలా విచ్చలవిడిగా పురుషులవలె ఏల సంచరించకూడదు. పురుషుడే ఇతరులతో చదువుకొనవచ్చునూ, నేను పురుషునితో చదువుకొనకూడదూ.' 'నీ చదువు అతనులేనిదే జరుగదా. ఎన్ని మేడ్ ఈజీలు, గైడ్లులేవు అచ్చయి. నీవంటి వారికోసం, అంటే మేల్ స్టడీ మేట్స్ని ఎవాడ్ చెయ్యడానికే పుట్టేయిఅవి. నీకవిపనికిరావూ. నీపేరు గోడలమీదకూడా ఎక్కుతోందే. కాస్త వరల్డుకి కేర్ చేసి నేచెప్పినట్టువినవూ'

'సుశీ, హేడ్ యు బీన్ ఏ కాలేజీ స్టూడెంటు ఫర్ ఏ డే నీవలా అనుండవు. ఫ్రీడమ్ కోసం పెనగులాడేరోజుల్లో ఉన్న ఫ్రీడమ్ చంపుకోమండం వుత్త foolishness Hang the world It is full of Scandal mongers. నారదుడు కలహాన్ని భోంచేసి బతికినట్టు కొంతమంది స్కాండెల్సమీద బతుకుతారు'

'మనమేష్టారు ఓసారి క్లాసులో దేర్ విల్ బి నో స్మోక్ విత్అవుట్ ఫైర్ అన్నారు. జ్ఞాపకం ఉందా' 'అవన్నీ' when the world was young రోజులు' This is 20th century. సరే

నీకర్మం, నేనేంచేస్తాను. సెలవు'

* * * *

అనుకూలవంతుడైన భర్తను పెళ్ళాడి, అత నియిష్టమునకు తనస్వేచ్ఛకు భంగంకలక్కుండా జీవనం గడుపుతోంది సుశీల సుశీల.

వుత్తస్వేచ్ఛే ప్రధానమని, నిజమైన స్వేచ్ఛ అననెట్టిదో తెలిసికోలేక నలుగురునోళ్ళలో పడిపోయింది సరోజిని.

ఎవరిదంటారు స్వేచ్ఛావిహారం Impartial judgement యివ్వాలి సుమండీ, మరి.

—పి అప్పలనరసింహం.

---

# మా వియోగ సంయోగాలకి విరుద్ధ జ్యోతిష్యం

(ప్రవేశము పట్టుపంచల బ్రాహ్మణుడు)

ప॥ బ్రా:-ఏమండీ పంతులుగారూ! ఒక్క పంచా అన్నూమ్మఘూర్కీ తీయించండి. మన్నిఖాయెక్కువ, ధరతక్కువ, పద్మాడుమూర, శ్రీరాబ్దంచు పంచా, భంగారంలాంటి ఛాయ, పద్నాలుగు రూపాయఖరీదు, శాఖారకం, ఏమంటారు ?........

నేను:—బాబూ డబ్బుసర్దుబాటులో లేదు! నాచేతిలో డబ్బుంటే మిమ్మల్ని కబురంపించి పుచ్చుకుంటాను. అంతేకాక, పీక్కుతినకు నాయినా మాయింటావిడ చూచిందంటే చాలు యిదిలా నేవరకూ యింట్లో అన్నోదకాలు దొరకడం దుర్లభం కాబట్టి నాయందు దయవుంచి వెళ్లు బాబూ.

ప॥ బ్రా:—ఏమండీ !...............

నేను:—యేమండీ లేదు. గీమండీ లేదు ఇంతటితో మీరు నన్ను వదిలిపెడితే కృతజ్ఞుణ్ణవుతాను. మాగుమ్మంవదిలింకోయింటికి వెడితే మెవరేనా కొన్ననాకొంటారు. మీరిక్కడెంతసేపు కూర్చున్నా నిష్ప్రయోజనం, నామనవి చిత్తగించండి "చవిట్నేల్లో విత్తనాలుజల్లితే మొంతో" మాగుమ్మంలో కూర్చుంటేనూ అంతే. అదిగాక బూరుగువృక్షాన్ని యాచిస్తే మొంతో నన్నుయాచించినా అంతే వెళ్లు నాయనా అనిచెప్పిక్లబుదారితీశా. బ్రాహ్మడు మాత్రం అరుగు వదిలిపెట్టలేదు.

సాయంత్రం యింటికి భోజనానికి వచ్చాటప్పటికల్లా మాఆవిడ ఆబ్రాహ్మడు నాకుచూపించిన పట్టుపంచకట్టుకుని పదార్థాలువడ్డించింది. అమ్మనీదుంపతెగ పట్టుపంచ యింట్లోవాళ్ళకి అంటకట్టేవటారా అని ముక్కుమీదే వేలువేసుకుని నాలుక అడ్డంకరుచుకున్నాను. ఏంచెయమంటారు "శాంతంభూషణ దురితంమరణం" అని మాట్లాడకవూరుకున్నా......

రాత్రి దొడ్లోవెన్నెట్లోనే (ప్రబుద్ధాంధ్రి) మా ఆవిడ నెరజాణ చదువుతూ కుర్చీల్లో కూర్చుని ఆలోచనాసముద్రంలోపడి ఊయాల్తున్నాం...

మా॥ ఆ:—(వైకివినిపించేట్టుగా) మీకుకావలసిన స్వదేశీసిల్కు యెడుపులూ సరసమైన ధరలకు దొరకును. కేశవరామ్ అండు కంపెనీ.

నేను:—యీపత్రికలకు పోసేడబ్బు పకీరాళ్ళకేనా పంచిపెడతాను. అంతేకాని యిక పత్రికన్నాదాన్ని యింట్లో కనబడకుండాచేసి యిక పత్రిక కొనడం మానేస్తేనేకాని లాభంలేదు. రామ, రామ, (ఎడ్వర్టైజిమెంట్సు) ప్రతికనిచ్చే